తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | జ్రా. జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

బుధవారం 14 జనవరి 2026

పేజీలు : 08

## మేడారం జాతరకు ఈసారి 3 కోట్ల మంది

- సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి
- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క



**హైదరాబాద్ / ములుగు బ్యూరో,జనవరి13(జనం సాక్షి):** ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క,సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు.

వార్త మెయిన్ 3లో



## సీఎం పర్యటనకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- చనాక-కోరాట పంప్ హౌస్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం భోరాజ్ మండలం హాతీఘాట్ గ్రామంలోని చనాక-కోరాట బ్యారేజీ పంప్ హౌస్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చనాక-కోరాట ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతున్నందున ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ?భద్రతా, ప్రోటోకాల్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. హేలీపాడ్ వద్ద అగ్నిమాపక, వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సాఫీగా సాగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, భద్రత కారణాల దృష్ట్యా గుర్తింపు కార్డులతో పాటు పాస్ లు ఉన్న వారిని అనుమతించడం మిగతా 7లో..

## పతంగుల తయారే వారి జీవనాధారం

- 25 ఏళ్లుగా కుటుంబం మొత్తం ఇదే పని
- రోజుకు 100 పతంగుల తయారీ
- నాణ్యత ప్రమాణాలే ముఖ్యం
- సయ్యద్ బాబా పతంగ్ హౌస్ అంటే తెలియని వారెవరు లేరు

వార్త మెయిన్ 7లో



## గ్రామ పంచాయతీలకు రూ. 277 కోట్ల నిధులు విడుదల

**సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క**



**నూగూర్ వెంకటాపురం జనవరి 13(జనం సాక్షి):** గ్రామ పంచాయతీలకు సంక్రాంతి పండుగ సందర్భంగా రూ.277 కోట్ల నిధులు విడుదల కావడం పట్ల రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు ఇది ఒక గొప్ప ప్రోత్సాహకరమైన సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి అత్యవసర అవసరాలను వేగంగా తీర్చేందుకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి ఇది మరో ఉదాహరణగా నిలుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. పంచాయతీలకు పెండింగ్ లేకుండా నిధులు అందేలా చొరవ చూపిన ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు. "గ్రామ పంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పునాది. గ్రామాలు బలపడితేనే తెలంగాణ ముందుకు సాగుతుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం ఒక చారిత్రక నిర్ణయం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుంచి 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అవుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ప్రజా ప్రయోజనాలకు, గ్రామాభివృద్ధికి పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగించాలని సర్పంచులు, వార్డు సభ్యులకు సూచించారు. సర్పంచ్ లు, వార్డు సభ్యులకు సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతవరణాన్ని పెంపొందించేందుకు కలిసి కట్టుగా పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## తొలగించిన గ్రామపంచాయతీ విద్యుత్ మోటార్ ఏమైనట్టు!

- అసలు ఉందా.. లేదా..... ఎవరికైనా అమ్ముకున్నారా...?
- ఉప్పరపల్లిలో చర్చనీయాంశం...

**చెన్నారావుపేట, జనవరి 13 (జనంసాక్షి) :** గ్రామస్తులకు త్రాగునీటిని అందించడానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మంచినీటి బావిలో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ ఏమైందని ఉప్పరపల్లి గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు పలువురు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ముందు మంచినీటి బావిలో ఉన్న 5 హెచ్ పి విద్యుత్ మోటార్ మరమ్మత్తులకు గురైందని తీసి పక్కన పెట్టారు. ఆ మోటార్ స్థానంలో నూతన విద్యుత్ మోటర్ ను కొనుగోలు చేసి ప్రభుత్వ మంచినీటి బావిలో ఏర్పాటుచేసి గ్రామస్తులకు నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. తీసివేసిన 5 హెచ్ పి విద్యుత్ మోటార్ కనపడకపోవడంతో అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు విద్యుత్ మోటర్ ఉందా.. లేదా... ఎవరికైనా అమ్ముకున్నారా.. అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఓ వ్యక్తికి పంచాయతీ కార్యదర్శి అమ్ముకున్నాడని గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు బహాటంగా ఆరోపిస్తున్నారు. విద్యుత్ మోటర్ మరమ్మతులకు గురికాకున్నా మరమ్మత్తులకు గురైనట్లుగా దానిని తొలగించి నూతన విద్యుత్ మోటర్ ను ఏర్పాటు చేసి తొలగించిన విద్యుత్ మోటార్ ను అమ్ముకున్నట్లు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా గ్రామపంచాయతీకి సంబంధించిన విద్యుత్ మోటర్ కనపడకపోవడంతో పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత పంచాయతీ ఉన్నతాధికారులు విచారణ జరిపి విద్యుత్ మోటార్ ఆచూకీ కనుక్కోవాలని అలాగే విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారి పై తగు చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో, పంచాయతీ అధికారులకు నేడు బుధవారం ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామ వార్డు సభ్యులు, గ్రామ నాయకులు తెలిపారు. ఏది ఏమైనా ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన విద్యుత్ మోటార్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

# గ్రామ అభివృద్దే నా లక్ష్యం

## పెద్దతూండ్ల సర్పంచ్



**మల్హార్,జనవరి13(జనంసాక్షి)**మండల కేంద్ర పరిధి లోని పెద్ద తూండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగ రావు ఆధ్వర్యంలో పెద్ద తూండ్ల గ్రామం లో రహదారి ఇరువైపులా ఉన్నా తుమ్మ చెట్లను తొలగించి రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుచు మండలం లోని అన్ని గ్రామాల కంటే పెద్ద తూండ్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని అన్నారు. గ్రామం లోని ప్రజలకు ముందస్తు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, వార్డు సభ్యులు తాటికొండ కేశవ చారి, జంబోజు సంధ్య రాణి రవీందర్, బియ్యని శ్రీవాణి కుమార్, కారోబార్ రాజశేఖర్, గ్రామ సిబ్బంది, గ్రామ స్తులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలి

## ఎల్లాయగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు



**చెన్నారావుపేట, జనవరి 13 ( జనం సాక్షి):** బీటీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలని ఎల్లాయగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు అన్నారు. మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎల్లాయగూడెం గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి బాపునగర్ దుర్గమ్మ ఆలయం వరకు బీటీ రోడ్డు, మాధవ నగర్ కాలనీ నుండి నంబర్ త్రీ కాలనీ మీదుగా గూడూరు ఆర్అండ్ బి రోడ్డు వరకు  బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఏఈ విజయ్ కుమార్, సర్వేయర్ అనిల్ కుమార్ లు రోడ్డు పనులకు కొలతలను కొలుసుకొని రోడ్లకు ఇరువైపుల జంగిల్ కటింగ్ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడానికి బీటి రోడ్ల పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పానుగంటి కొమురయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భాషబోయిన రమేష్, భాష బోయిన వెంకటేశ్వర్లు, కర్రె ప్రభాకర్, భాష బోయిన బిక్షపతి, నల్ల, జక్క అశోక్, కర్రె కరుణాకర్, రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది  తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచులకు సన్మానం



**బెల్లంపల్లి, జనవరి 13, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు, ఉప సర్పంచులకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ప్రజల్లో నిత్యం ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు ఉంటేనే మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగగిరి గ్రామంలోని గుట్ట పై ప్రారంభమైన జాతర

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు

**చెన్నారావుపేట, జనవరి 13 ( జనం సాక్షి):** సంక్రాంతి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలోని లింగగిరి గ్రామంలో గుట్టపై శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర ప్రారంభమైంది. మంగళవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పదవ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ విజయ్- కవిత, ఉడుత సాంబశివుడు- అన్నపూర్ణ దంపతులు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఆవరణలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్ రామాచార్యులు, వేద పండితులు భరత్ వాజ్ లు విశ్వక్సేన ఆరాధన, పుణ్యావాచనం, స్వామి వారి అభిషేక మహోత్సవం లాంటి పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



మెడబోయిన రజిత కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, పరకాల రాజన్న, చీకటి వెంకటేశ్వర్లు, బూరుగు సూరయ్య, గ్రామ ఉపసర్పంచ్ సప్పిడి ప్రియాంక, వార్డు సభ్యులు మల్లం సాగర్,  పులి రమేష్, మాదారపు నరసింహులు, ఈసంపల్లి మమత,  కర్కాల అఖిల్, కడగ ండ్ల ఎల్లమ్మ, పెరుమాండ్ల సునీత, అనుముల అశోక్, తాడెం ప్రభాకర్, ఈసంపల్లి బిక్షపతి, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, జనవరి 13, (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకొని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అందులో కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు నిజమైన వరం అన్నారు. ఆడపిల్ల పెళ్లి భారం తల్లిదండ్రులపై పడకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం మీ కుటుంబాలకు కొంతైనా భరోసా కలిగిస్తుందని, మీ ఆడబిడ్డల జీవితానికి మంచి ఆరంభం అవుతుందని నమ్ముతున్నానన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజల వరకు చేరాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని, అందుకు సహకరిస్తున్న అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం నా వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని వేమనపల్లి మండలంలో 26 మంది లబ్ధిదారులకు ?26,03,016 రూపాయలు, బెల్లంపల్లి మండలంలో 17 మంది లబ్ధిదారులకు ?17,01,972 రూపాయలు, బెల్లంపల్లి పట్టణంలో 12 మంది లబ్ధిదారులకు ?12,01,392 రూపాయలు, కాసిపేట మండలంలో 56 మంది లబ్ధిదారులకు ?56,06,264 రూపాయలు, నియోజకవర్గ వ్యాప్తంగా ?1,09,12,644 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నెరడిగొండ జనవరి14(జనంసాక్షి):**యువకులు క్రీడల్లో రాణించాలని ప్రతిభను కనబర్చాల బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళ వారం రోజున మండలంలోని వెంకటపూర్ గ్రామంలో యువకులు నిర్వహించిన నాయక్ యూత్ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపులో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి కుంటాల కె వారికి రూ. 10,111రూపాయలు, రెండవ బహుమతి జీడిపల్లి జట్టుకు రూ. 7,111రూపాయలు బహుమతులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని, ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అన్నాల అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ గ్రామ సర్పంచ్ రూపావత్ వెంకట్ రాం ఉప సర్పంచ్ ఆడే మురళి కృష్ణ గ్రామ పెద్దలు గ్రామస్తులు యువ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# గృహజ్యోతి పథకం పత్రాలు అందజేత



**మల్హార్,జనవరి13(జనం సాక్షి)**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన తాడిచర్లలో మంగళవారం విద్యుత్ మండల ఇంఛార్జి ఏఈ శేఖర్,లైన్ మెన్ రవి,జెఎల్ఎం మహేందర్,ఆన్ మ్యాన్ ఇందారపు రాజేష్ అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 52,82,489 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా ప్రభుత్వం రూ. 3.593 కోట్లు చెల్లిస్తోంది. తాడిచెర్లలో 1500 మంది లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేస్తున్నట్లుగా ఏఈ తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### అర్రైవ్ అలీవ్ --2026 పై పోలీసుల అవగాహన కార్యక్రమం



**ఏటూరునాగారం,జనవరి 13(జనం సాక్షి).** పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న "అర్రైవ్ అలీవ్ -- 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ఏటూరునాగారం పోలీస్ వారు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ రాజకుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం మరియు ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితుల నేపథ్యంలో,"ప్రతి ప్రయాణం సురక్షితంగా -- ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి" అనే ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రోడ్లపై ప్రయాణించే వాహనదారులు మరియుప్రయాణికులకు కింది ముఖ్య సూచనలు తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ముందు మరియు వెనుక సీట్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు. మద్యం సేవించి వాహనం నడపరాదు.
సిగ్నల్ జంపింగ్, తప్పుదారి ప్రయాణం మరియు అధిక వేగంతో వాహనాలు నడపరాదు.పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే, ప్రమాదం జరిగిన తరువాత తొలి "గోల్డెన్ అవరు సమయంలో సరైన వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు."హెల్మెట్ -- సీట్‌బెల్ట్ -- సురక్షిత ప్రయాణం = సజీవంగా గమ్యం"అనే నినాదంతో అర్రైవ్ అలీవ్ -- 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు.
ఇట్టి కార్యక్రమంలో పోలీస్ వారితో పాటు మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్ మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## బహుమతులు ప్రధానం చేసిన

### పరకాల కాంటెస్టేడ్ ఎమ్మెల్యే డా " పగడాల కాళీ ప్రసాద్ రావు



**ఆత్మకూరు, జనవరి 13 (జనం సాక్షి):** నీరుకుళ్ళ గ్రామంలో మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు తండ్రిగారైన బలవంతుల సదయ్య జ్ఞాపకార్ధంగా నిర్వహించినటువంటి కబడ్డీ క్రీడోత్సవాలు 2026 లో భాగంగా విన్నర్ గా గెలుపొందిన మొదటి బహుమతి వంగర జట్టు 10,016రెండవ బహుమతి దామెర జట్టు 5016 ఈ రెండు టీమ్ లకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు బహుమతులను షీల్డ్ లను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్,బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్,సముద్రాల రవి, గ్రామ ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక



**కాటారం జనవరి 13 (జనం సాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 60 మీటర్ల రన్నింగ్ లో అండర్ 8 ఇయర్స్ విభాగంలో హర్షిత్ విజేతగా నిలువగా, అండర్ 10 ఇయర్స్ విభాగంలో రిషి ద్వితీయ స్థానంలో, అండర్ 12 ఇయర్స్ విభాగంలో రఘు ద్వితీయ స్థానం, అండర్ 14 ఇయర్స్ విభాగంలో అభి కుమార్ విజేతగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు , మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ పూతల సమ్మయ్యలు బహుమతులు అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను, కోచ్ కార్తీక్, వెంకటేష్ లను ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత లు అభినందించారు.

## అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు 108, 102 అంబులెన్స్ బృందం అండ

### మేనేజర్ రాజు నాయక్



**చిట్యాల, జనవరి 13( జనం సాక్షి):** జిల్లా కేంద్రంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు '108 అంబులెన్స్ సేవ,24 గంటలూ' అందుబాటులో ఉంటూప్రథము చికిత్స అందిస్తూ ప్రాణాపాయం నుంచి కాపాడుతున్న సేవగా '108 అంబులెన్స్ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిందని రాజు నాయక్ అన్నారు.
అనంతరం వారు మాట్లాడుతూ ప్రమాదాలు,అకస్మాత్తు అనారోగ్యాలు,గుండె,శ్వాస సంబంధిత సమస్యలు,గర్భిణీ మహిళల అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ అపర సంజీవనిగా మారుతోందని అత్యవసర సమయంలో ప్రజలకు వెంటనే గుర్తొచ్చే నెంబర్ 108" ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాలో మొత్తం'14 అంబులెన్స్ వాహనాలు' నిరంతరం సేవలందిస్తున్నాయి.గడిచిన 6 నెలల కాలంలో మొత్తం 11,521 నుండి బాధితులను ఆసుపత్రిలో చేర్పించారు'వీరిలో 4,080 మంది గర్భిణీ మహిళలు,రణి మహిళలు ఉన్నారు..గ్రామీణ ప్రాంతాల నుంచీ పట్టణ ప్రాంతాల వరకు,ముఖ్యంగా అత్యంత అంతర్గత గ్రామాలు,మారుమూల ప్రాంతాల్లో కూడా అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నా రు.జిల్లాలో గ్రామీణం నుంచీ పట్టణం వరకు, ముఖ్యంగా అత్యంత అంద తర్గత ప్రాంతాల్లో కూడా 108, 102 అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 14 అంబులెన్సులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ. సిబ్బంది పనితీరు, అంబులెన్స్ లోని పరికరాలు, రికార్డులను పరిశీలిస్తూ వారికి అవసరమైన సూచనలు ఇస్తూనే ఉంటామని ఆధునిక సాంకేతికతతో కూడిన నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించడమే మా ప్రధాన లక్ష్యం. అని తెలిపారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగరాజు



**వరంగల్ ఈస్ట్, జనవరి 13 (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడుగా బైరి నాగరాజు నియమితుడయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బాకం హరిశంకర్, వన్నాల వెంకటరమణ, మరియు జిల్లా నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపాడు.

## తాటికొండలో గ్రామీణ సంక్రాంతి క్రీడోత్సవాలు ప్రారంభం

### టగ్గఫర్ లో పాల్గొన్న మహిళ జట్టు



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 13 ( జనం సాక్షి ) :** సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల్లో భాగంగా కోలాహ లంగా ప్రతి సంవత్సరం నిర్వహించే సంక్రాంతి పండుగ సందర్భంగా ఈసంవత్సరంకూడా మండ లంలోని తాటి కొండ గ్రామ ప్రజల అందరి సహకా రంతో సీనియర్ ఉపాధ్యాయుడు కుంబోజు రాములు ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడతో భాగంగా మంగళవారం మహిళలకు టగ్గఫర్, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ మారపాక సుజనా శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎడమ కట్టమల్లు పాల్గొని క్రీడా పోటీల ను ప్రారంభించారు. ఈ పోటీలలో మహిళలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈసందర్భంగా కుంభోజు రాములు మాట్లాడు తూ బుధవారం రోజున పాటల పోటీలునిర్వహిం చి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,యువత, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### మండల అభివృద్ధి అధికారి నిశాంత్

**మహాముత్తారశీ జనవరి 13 (జనం సాక్షి)** ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. మంగళవారం మండలంలోని సింగంపల్లి, కనుకనూర్ గ్రామపంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయి పర్యటన మండల అభివృద్ధి అధికారి బి,నిశాంత్ చేశారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సింగంపల్లి , కనుకునూరు గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకొని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సింగంపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం పురోగతిపై సమీక్షించారు.



## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

### ఎస్.ఐ. ఎం. రమేష్

**నడికూడ, జనవరి 13 (జనం సాక్షి):** రోడ్డుపై వెళ్లే ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటించి జీవితాలను ప్రమాద బారిన పడకుండా కాపాడుకోవాలని ఎస్సై అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళ వారం రోజున నడికూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ ంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శివునిపల్లి పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్



**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 13 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శివుని పెల్లి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ శివునిపల్లి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ప్రతి వ్యక్తి కి ఆరోగ్యం తర్వాతే ఏదైనా అని ఆరోగ్యం బాగుం టేనే మనిషి ప్రతీదీ సాధించగలడని లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఈ క్యాంప్ లో గుండె జబ్బులకు సంబంధించిన, కీళ్ల నొప్పు లు, కంటికి సంబంధించి నపరీక్షలు నిర్వహించా రు. ఈ సందర్భంగా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు లయన్ మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా శివునిపల్లి క్లబ్ ఈ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150మంది వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా ఒకటవ ఉప గవర్నర్ లయన్ పుట్టా హరికిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ లయన్ కొత్తపల్లి జాన్ బన్నీ, రీజియన్ చైర్మన్ లయన్ పొన్నాల సంయుక్త, రీజియన్ కార్యదర్శి లయన్ బొమ్మినేని నర్సింహా రెడ్డి, హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లయన్ కుసుమ రమేష్, జోన్ చైర్మన్ లయన్ కరుణాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ శివునిపల్లి అధ్యక్షు డు లయన్ గౌరిశెట్టి అనిల్, చార్టర్ అధ్యక్షుడు లయన్ మంగు జయప్రకాశ్, కార్యదర్శి లయన్ పులి వినయ్ కుమార్, మాజీ అధ్యక్షుడు లయన్ మహ్మద్ దస్తగిరి,జఫర్ గఢ్ క్లబ్ అధ్యక్షుడు లయ న్ మామిడాల పూర్ణచందర్,ఘనపురం క్లబ్ అధ్య క్షుడు లయన్ కోతి అశోక్, మాజీ జోన్ చైర్మన్ లయన్ ఆమంచ మధుసూదన్, సభ్యులు లయ న్ తుమ్మనపల్లి కిరణ్, లయన్ మాచర్ల శ్రీనివాస్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు షఫీ,వినీత్,కార్తీక్, శరత్, ఐ విజన్ సిబ్బంది,వాసన్ ఐ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా పదోన్నతి పై వెళుతున్న ఎంపీఓకు ఘన సన్మానం



**చెన్నారావుపేట, జనవరి 13 ( జనం సాక్షి):** ఎంపీడీవోగా పదోన్నతి పొంది చెన్నారావుపేట నుండి ఖమ్మంకు వెళ్తున్న ఎంపీఓ శ్రీధర్ రాజును ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గౌడిశాల వికాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాదావత్ నిట్టు, కోశాధికారి కత్తెరపెల్లి రాజు, గౌరవ అధ్యక్షులు తిప్పని చేరాలు, శ్యామ్, అవినాష్, మహేష్, నరసింహారాములు, రమేష్, ప్రమీల, మమత, శ్రీనాథ్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామం అభివృద్ధి చేస్తా

**బచ్చన్నపేట జనవరి ( జనం సాక్షి):**అందరి సహకారంతో వివిఎస్ఆర్ నగర్ గ్రామం అభివృద్ధి చేస్తానని వివిఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గోడుగు రేణుక కమలకర్ అన్నారు.సోమవారం వివిఎస్ఆర్ నగర్ గ్రామపంచాయతిలో పంచాయతీ కార్యదర్శి రూబినసూల్తాన ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతొ పలు సమస్యలు గురించి చర్చించారు అనంతరం గ్రామ సర్పంచ్ గొడుగు రేణుక కమలకర్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో గ్రామం అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తిసుకొని వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలిని కొరారు.గ్రామ అభివృద్ధిలో పాలుపంచు కోవాలని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉత్కం వెంకట్రాం. సంతోష,వార్డు సభ్యులు బోడ్డు యాదయ్య, చావన్ జెహింద్,చింతల శ్రీనివాస్,పుట్ట మహేష్,అంగన్వాడి టిచర్ హాజీర, గ్రామస్థులు గోడుగు కనకరావు. పండుగ సుదకర్,వంగ సురేందర్ రెడ్డి,వెంకట్రాం చంద్రమౌళి,సనాది రామచంద్రం,బండి సంజీవరెడ్డి,గోడుగు నవీన్,చావన్ పరమేష్ ,కాలియా బుచ్చాలు,రిపోష్ తదితరులు పాల్గొన్నారు



# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు ప్రారంభం



**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 13 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘన్పూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగ పుర స్కరించుకొని డివైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి గ్రామకమిటీలఆధ్వర్యంలో సంక్రాంతిక్రీడోత్సవాలు అమరజివి కామ్రేడ్ ఉల్లి వెంకటయ్య స్మారకార్థం క్రీడోత్సవాలు ప్రారంభం జరిగాయి. ఈ సందర్భం గా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ గ్రామ సర్పంచ్ మందపురం రాణి అనిల్, ఉప సర్పంచ్ లింగనబోయిన రాజు కబడ్డీ,వాలీబాల్ ఆటలు ఆడి ప్రారంభించారు ఈ సందర్భంగా మునిగెల రమేష్ మాట్లాడుతూ యువత శారీరక మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయని క్రీడల్లో స్నేహపూర్వక పోటీ తత్వం ఉండాలని యువత సమాజ ప్రగతి కోసం పాటు పడాలని మత్తు పదార్థాలు డ్రగ్స్ వాటికి దూరం గా ఉండి శక్తివంతమైన ఆరోగ్యవంతమైన యువ కులగా తయారు కావాలని భావిభారత నిర్మాణా నికి పాటుపడాలని యువతకు పిలుపునిచ్చారు గ్రామంలో ప్రతి సంవత్సరం ఈ క్రీడోత్సవాలు జర పడం ఎంతో గర్వకారణం అని అందుకు జరిపిస్తు న్న డివైఎఫ్ఐ ప్రజానాట్యమండలి గ్రామ కమిటీల కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాల నాయకులు కుర్ర ఉప్పలయ్య, తొడెంగల ఐలయ్య, కత్తుల రాజు, మంద మహేందర్, గట్ల మల్లారెడ్డి, డివైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి గ్రామ కార్యదర్శులు నీరటి సంపత్, లింగనబోయిన శ్రీకాంత్, కాసాని రమేష్, సీనియర్ క్రీడాకారుడు దార్నం శ్రీదర్, వంగపండ్ల సోమయ్య, నెలమంచ రాంరెడ్డి, రామగోని సతీష్, పోలాస్ కిష్టయ్య, దాసరి కొమురయ్య, గోడిశాల యాదగిరి, సట్ల రాజు, దైద కుమార్, మేదరవైన కరుణాకర్, పోలసు పద్మాకర్, మంద మొగిలి, అన్నేపు రాజు, మంద రాజు, పిట్టల నగేష్, అన్నే పు అనిల్, రాజు, నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయించొద్దు :సిఐ నరేష్ కుమార్

## భూపాలపల్లిలో దుకాణాల తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి పట్టణంలో చైనా మాంజా విక్రయాలు జరుపొద్దని, నిల్వలు చేసినా, విక్రయాలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి పట్టణ సీఐ డి.నరేష్ కుమార్ హెచ్చరించారు. ఈ రోజు భూపాలపల్లి పట్టణంలో సీఐ నరేష్ కుమార్, ఎఫ్ఆర్వో నరేశ్, ఎస్సై సతీష్ లు భూపాలపల్లి పట్టణంలోని వివిధ దుకాణాలు, వ్యాపార కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నిషేధిత చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నాయా? నిల్వలు ఉంచుతున్నారా? అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, జంతువులు, మనుషులకు తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా విద్యుత్ తీగలు, మెడలు కోసుకునే ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణ దృష్ట్యా ప్రభుత్వం చైనా మాంజాను పూర్తిగా నిషేధించిందని, ఎవరైనా వ్యక్తులు లేదా షాపులు నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా వినియోగించినా, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే అరెస్టులు కూడా చేయబడతాయని తెలిపారు.భూపాలపల్లి పట్టణ ప్రజలు, వ్యాపారులు ఈ విషయంలో పూర్తిగా సహకరించాలని, నిషేధిత చైనా మాంజాను విక్రయించకుండా, వాడకుండా ఉండాలని సీఐ నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అక్రమంగా చైనా మాంజా విక్రయాలు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## బచ్చన్నపేటలో భూ భారతి డాక్యుమెంట్ రైటర్ ల పై విచారణ జరపాలి



**బచ్చన్నపేట జనవరి 13 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలం లో రైతుల వద్ద అక్రమ వసూళ్లు చేసి రెవెన్యూ అధికారుల పాత్ర పై విచారణ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు తుప్పతీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లో భూ భారతి రిజిస్ట్రేషన్ ల పై పూర్తి విచారణ చేయాలని జిల్లాలో భూ భారతి రిజిస్ట్రేషన్ ల లో భాగంగా కొంత మంది డాక్యుమెంట్ రైటర్లు మరియు మీసేవ నిర్వాహకులు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి వందలల్లో చలాన్లు కట్టి ,వేలల్లో కట్టినట్టు చలాన్లను ఎడిట్ చేసి తహశీల్దార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్లు జరిగిన నేపథ్యం లో ప్రభుత్వ ఖజానాకు కోట్లలో టోకరా వేసిన నేపథ్యం లో , బచ్చన్నపేట లో రైతులు స్లాట్ బుక్ చేసుకుందా మని మండలం లోని డాక్యుమెంట్ రైటర్ల దగ్గరికి వస్తుండడం తో స్లాట్ తో పాటు అదనంగా రెవెన్యూ అధికారులకు వేలల్లో ముట్టజెప్పాలని వసూళ్ల దందా చేస్తున్నారని అన్నారు. సామాన్య రైతు రిజిస్ట్రేషన్ కు వస్తే ఇలా రెవిన్యూ అధికారుల పేర్లు చెప్పి అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు భూ భారతి లో చాలాన్లు అన్ని సక్రమంగానే ఉన్నాయా లేదా చూడడం తో పాటు రెవెన్యూ అధికారుల పేరు చెప్పి డాక్యుమెంట్ రైటర్లు చేస్తున్న వసూళ్ల దందా మరియు రెవెన్యూ అధికారుల పాత్ర పై క్షుణ్ణంగా విచారణ జరపడం తో పాటు గత 2 సంవత్సరాల నుండి జరిగిన అన్ని రిజిస్ట్రేషన్ల పై విచారణ జరపాలని ఆయన అధికారులను కోరారు

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిన ఆదర్శ



**కాటారం జనవరి 13 (జనం సాక్షి):** కామారెడ్డిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ విభాగంలో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని సృజన ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడంపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎన్నో వ్యాధులకు కారణమవుతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు వినూత్నమైన ఆలోచన లను వివరించింది. సృజనకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, డిఎస్ఓ స్వామిలు బహుమతులు అందజేశారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ విజేతగా నిలిచిన సృజనను, గైడ్ టీచర్లు అక్బర్, జ్యోతి, బిఎరావులను ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత లు అభినందించారు.

## పారిశుధ్య సిబ్బంది,కార్పొరేటర్లు, ఉద్యోగులు,ఆర్ పి లకు కూపన్ లను అందిస్తాం



**వరంగల్ ఎంజీఎం, జనవరి 13(జనంసాక్షి):**కార్పొరేటర్ లు పారిశుధ్య సిబ్బంది బల్దియా ఉద్యోగులు మెప్మా కు చెందిన రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి)లకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను ఉచితం గా నిర్వహించుకోవడానికి వీలుగా కూపన్ లను అందజేయనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమం లో మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం మేయర్ కు ఉచిత పరీక్షల కూపన్ లను అందజేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఇటీవల జీ డబ్ల్యూ ఎం సి, మెడికవర్ ఆసుపత్రి వారి తో కలిసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పారిశుధ్య సిబ్బంది ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఐతే రెగ్యులర్ గా సిబ్బందికి కార్పొరేట్ వైద్య పరీక్షలు అందజేయాలని సంకల్పించి మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సుమారు 4 వేల మందికి ఉచితం గా వివిధ పరీక్షలు నిర్వహిస్తుందని, ఇందుకు సంబంధించిన ఉచిత కూపన్ లను ఆసుపత్రి యాజమాన్యం అందించారని, వీటిని పారిశుధ్య సిబ్బందికి ఉద్యోగులకు అందజేస్తామని, ఈ కూపన్ వెంట తీసుకెళ్లడం ద్వారా 14 రకాల వివిధ పరీక్షలను ఉచితం గా అందుతాయని, పారిశుధ్య సిబ్బంది, ఉద్యోగుల కుటుంబసభ్యుల కైతే రూ. వెయ్యి కే పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవి కుమార్, మహేందర్, సంతోష్ బాబు, డి ఈ సారంగం, ఏ ఈ హరి కుమార్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిపేట జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

**జాతర ప్రాంతంలో అధికారులతో రివ్యూ మీటింగ్**



**వరంగల్ ఈస్ట్, జనవరి 13 (జనం సాక్షి)** అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశించారు. ఈ మేరకు ఆయన జాతర ప్రాంగణంలో జలగం రంజిత్ అధ్యక్షతన అధికారులతో రివ్యూ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గతంలో లాగా భక్తులకు శానిటేషన్, వాటర్, విద్యుత్తు, ఆరోగ్యము, రవాణా మొదలైన సౌకర్యాలను సంబంధిత అధికారులు చేయాలన్నారు. అదేవిధంగా భక్తుల భద్రత కోసం పోలీసులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర అభివృద్ధి పనుల కోసం సుమారు 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ జి డబ్ల్యూ ఎం సి ద్వారా భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో లాగానే ఇక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీ బాధ్యులను, జాతర పూజారులను సన్మానించారు. అదేవిధంగా జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జలగం అనిత రంజిత్, అరుణ విక్టర్, జాతర కమిటీ బాధ్యులు కోడూరి బిక్షపతి, దాసి రాందేవ్, బైరి నాగరాజు , బైరి ఈశ్వరయ్య, ఆవునూరి రామ్మూర్తి, చింత ప్రకాష్, నక్క కొమురెల్లి యాదవ్, బైరి హరి, మంతెన సునీత, కేడల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం

### నర్సంపేట విద్యుత్ డిఈ తిరుపతి

**చెన్నారావుపేట, జనవరి 13 ( జనం సాక్షి):** రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని నర్సంపేట విద్యుత్ డిఈ తిరుపతి అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామ శివారులో దుంపిల్ల గడ్డ ప్రాంతంలో 25 కెవిఎ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మూలంగా విద్యుత్ మోటార్ల పై ఓవర్ లోడ్ పడుతుండడంతో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతుంది. దీంతో రైతుల మోటర్లు నడవక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కోనాపురం గ్రామానికి చెందిన దొంగల రాజ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన ఆమె రైతుల విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వరంగల్ విద్యుత్ ఏడిఈ నాగ మల్లీశ్వరికి ఆదేశాలు ఇచ్చారు. ఆమె స్థానిక విద్యుత్ శాఖ అధికారులతో కోనాపురం గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. 25 కెవిఎ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 100 కెవిఎ నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో జిల్లా కలెక్టర్ సత్య శారద, విద్యుత్ శాఖ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉంటే స్థానిక విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకువస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ నెక్కొండ ఏడీఈ శ్రీధర్, చెన్నారావుపేట ఏఈ సంపత్, లైన్మెన్ రామ్ చందర్, ఆన్ మాన్ బుచ్చిబాబు, రైతులు దొంగల రాజ్ కుమార్, బోనాల భద్రయ్య, అన్నెబోయిన శ్రీను, బాబు, సారంగం, దొంగల ఎడ్ల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత పాటించడం ప్రతిఒక్కరి బాధ్యత

**నెరడిగొండ జనవరి13(జనంసాక్షి):**రోడ్డు భద్రతను పాటించడం ప్రతిఒక్కరి బాధ్యత,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఇమ్రాన్ అన్నారు.మంగళవారం రోజున అ్రరివ్ ఎలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బోథ్ ఎక్స్ రోడ్డుకై రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రోడ్ సేఫ్టీ కార్యక్రమం జనవరి 13 నుండి 24 వరకు నిర్వహి స్తున్న ప్రత్యేక అవగాహన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా ప్రాంతంలో వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కల్పించారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ప్రతి వాహనదారుడు తనతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపుని చ్చారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే అ్రరివ్ ఎలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్ఐ స్పష్టం చేశారు.



## గుర్తూర్ గంగపుత్ర నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూరు , జనవరి 13 (జనం సాక్షి):** తొర్రూరు మండలంలోని గుర్తురు గంగపుత్ర సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .నూతన అధ్యక్షుడిగా పిల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా సింగరం చందర్, ఉపాధ్యక్షులుగా అనుమాస శ్రీనివాస్ ,సింగారం బిక్షపతి ఉప కార్యదర్శిగా రచ్చ వీరస్వామి కార్యవర్గ సభ్యులుగా యాకయ్య ,విజయ్, కరుణాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు మాజీ సర్పంచ్ సింగారం కుమార్, మత్స్య సొసైటీ చైర్మన్ పిల్లి నాగరాజు ,మాజీ మత్స్య సొసైటీ చైర్మన్ సింగారం శ్రీనివాస్ , గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సింగర్ మురళి, సంఘం మాజీ అధ్యక్షులు, నాయకులు పిల్లి అయిలయ్య ,పిల్లి పెద్ద శీను ,సింగారం కిరణ్ ,ఐలయ్య, రమేష్ ,సత్తయ్య, వెంకటయ్య , కొమురయ్య ,చంద్రయ్య ,మధు భయాలు పాల్గొన్నారు...

## పసర గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**(జనం సాక్షి). 13.01.25గోవిందరావుపేట** సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని పసర పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం సర్పంచ్ భూక్య సుమలత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఎంతోమంది మహిళలు పోటీపడ్డారు.ఈ ముగ్గుల పోటీకి జడ్జిలుగా కొమరపాలెం జ్యోతి బానోత్ సునీత తలసీల పద్మ జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో మోపిదేవి నాగమణి మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు అనంతరం సర్పంచ్ సుమలత గ్రామపంచాయతీ ప్రజలకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఏరియా హాస్పిటల్ సిబ్బంది చేయూత



**రామకృష్ణాపూర్ , జనవరి 13 (జనంసాక్షి):** పట్టణ ఏరియా హాస్పిటల్‌లో పారిశుద్ధ సేవలు అందిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి రాకేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో అతనికి సహాయంగా హాస్పిటల్ సిబ్బంది మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు.హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డ్ అసిస్టెంట్లు, ఆయాలు, కార్యాలయ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు తమ వంతు సహాయంగా మొత్తం రూ. 53,850/- విరాళాలను సేకరించారు. ఈ మొత్తంలో గత నెలలో రూ. 27,150/- ను డిప్యూటీ సీఎంవో (అడ్మిన్) డా.ఎం. మధు కుమార్ చేతుల మీదుగా రాకేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.రాకేష్ కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన రూ. 26,700/- లు మంగళవారం ఏరియా హాస్పిటల్ ఉద్యోగుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంఓ డా. ఎం. మధు కుమార్ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చిన హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో మేకల రాజయ్య, నాగేంద్రబట్టు, మాట్రన్ విజయలక్ష్మి, ఆఫీస్ సూపరిండెంట్ కృష్ణమూర్తి , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎండి మదార్ సాహెబ్, ఇతర డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డ్ అసిస్టెంట్లు, ఆయాలు, కాంట్రాక్టు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

### ఇండ్ల పట్టాలు పక్కా ఇప్పిస్తా :మంత్రి వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, జనవరి 13(జనంసాక్షి):** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలలో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా పర్యటించారు. ప్రజలు నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి సంబంధిత సింగరేణి, మున్సిపల్, విద్యుత్ శాఖ, రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కార్మిక వాడల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇప్పిస్తామని తెలిపారు. ఉపరితల గని ఏర్పాటుతో సమస్యాత్మకంగా ఉన్న ఆర్కే4 గడ్డ ప్రాంత వాసుల సమస్యలను పరిష్కరించాలని ఏరియా జీఎం రాధాకృష్ణను అదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్, కమిషనర్ రాజు, డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయకులు వార్డు ఇంచార్జ్ లీ పాల్గొన్నారు.

# మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం



**బెల్లంపల్లి, జనవరి 13, (జనంసాక్షి)**రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు. రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో కట్టుబడినట్లైతే లైసెన్స్ సస్పెండ్ చేస్తామని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయాల్సి వస్తుందన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి ఎమ్మెల్యే 10 వేల రూపాయలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో తాండూర్ సీఐ దేవయ్య, బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు, బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్, మాదారం ఎస్సై సౌజన్య, కన్నెపల్లి ఎస్సై భాస్కర్ రావు, బిమిని ఎస్సై విజయ్, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణతో రైతుల కళ్ళల్లో ఆనందం

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, జనవరి 13, (జనంసాక్షి)** వ్యవసాయ యాంత్రీకరణతో రైతుల కళ్ళలో ఆనందం వ్యక్తం అవుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు ఒక్కటే ఇచ్చి మిగితా సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అటకెక్కించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత రైతుల శ్రేయస్సు కోసం సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, వరికి బోనస్ లాంటి ఎన్నో ప్రయోజనకర పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గానికి సుమారు రూ.30 లక్షల మేర రాయితీ పనిముట్లు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందిస్తున్న ఈ రాయితీలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయం రికార్డు స్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. నేడు దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో నంబర్ వన్‌గా నిలిచిందని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ, ఏడిఏ రాజ నరేందర్, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, లబ్ధిదారులు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంస్కృతిపై మనువాద దాడులను తిప్పికొట్టాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

### హనుమకొండలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**హనుమకొండ ప్రతినిధి జనవరి 13 (జనం సాక్షి) :**మహిళల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద దాడులను తిప్పికొట్టాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రం లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర ఎదుట మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలను గౌరవించే సంస్కృతిని పెంపొందించాలని, కార్పోరేట్ శక్తుల కనుసన్నల్లో మహిళలను మార్కెట్ వస్తువులుగా చిత్రీకరిస్తూ మహిళలపై చేస్తున్న దాడులను తిప్పికొట్టాలని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ శక్తుల విష సంస్కృతి పెరిగి మహిళలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని అన్నారు.

## వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్రదామోదర్

**నూగూర్ వెంకటాపురం జనవరి 13(జనం సాక్షి ):–** ములుగు జిల్లా వాజేడు మండలంలో ని పెద గొల్లగూడెం గ్రామంలో వాడ బలిజ క్యాలెండర్ను మృత్యు శాఖ అధికారి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాడబలిజ సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ వాడ బలిజలంతా ఐక్యతగా ఉండాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులు కల్పించాలని పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. వాడపల్లి సంఘం పుట్టి 25సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు. ప్రతి వాడబలిజ నాయకుడు ఒక సైనికుని వలె పనిచేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వాడబాలిజ కమిటీ జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు చింతూరు వెంకటరావు, అధికార ప్రతి తోట మల్లికార్జున రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడంకి చందు, ఉపాధ్యక్షులు గారా ఆనందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన దుర్గనాల మధుర బాయి



**ఆత్మకూరు, జనవరి 13 (జనం సాక్షి):**మరణానంతరం కూడా మరో ఇద్దరికి చూపునిచ్చి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. హన్మకొండ జిల్లా దామెర గ్రామానికి చెందిన దుర్గనాల మధుర బాయి ఆమె అకాల మరణం చెందినప్పటికీ, కుటుంబ సభ్యుల ఉదార సహకారంతో నేత్ర దానం చేయడంతో ఇద్దరు అంధులకు కొత్త జీవితం లభించింది. మధుర బాయి స్మరణార్థం నిర్వహించిన సభలో ఆమె చేసిన గొప్ప త్యాగాన్ని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ (తెబడా), సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ ప్రతినిధులు మధుర బాయి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవయవ దానం – – మానవాళికి మహోపకారంమరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపునివ్వవచ్చని, పార్థివ శరీర దానం వైద్య విద్యార్థుల విద్యాభ్యాసం, పరిశోధనలకు ఎంతగానో దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు. అలాగే అవయవ దానం ద్వారా ఆరిపోయే ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. “నేత్ర, అవయవ, శరీర దానం మానవాళికి చేసే గొప్ప ఉపకారం” అని పేర్కొంటూ, మధుర బాయి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంజి ఈశ్వరలింగం, కొనేరెడ్డి మల్లారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు, ఉపేందర్ రెడ్డి, పి. వేణు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు సూచనలిస్తున్న ఆత్మకూరు సిఐ సంతోష్ కుమార్

**ఆత్మకూరు, జనవరి 13 (జనం సాక్షి):** మంగళవారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలో సి పి ఆదేశాల మేరకు, సీఐ తన సిబ్బందితో అరైవల్ అండ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యం తాగి డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడకం, ఓవర్ స్పీడింగ్, ర్యాష్ డ్రైవింగ్ వాటి గురించి వాహనదారులకు వివరించారు.



## కాటారంలో రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన కార్యక్రమం



**నవంబర్ 13 (జనం సాక్షి) :** కాటారం మండలంలోని ఫంక్షన్ హాల్ లో అరైవ్ అలీపు రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌరవనీయులైన శ్రీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ కుమార్ ఆదేశాల మేరకు , భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ శ్రీ నరేష్ గారు , కాటారం డి.ఎస్.పి శ్రీ. సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాటారం ఎస్సై 2 కే రాజశేఖర్ ఈరోజు నుండి 10 రోజుల పాటు నిర్వహించనున్న అరైవ్ లీవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ , కాటారం డిఎస్పి.సూర్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ, తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాల్సిన సూచిస్తూ, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాటారం మండల డాక్టర్ల బృందం, పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్స్, ఎన్జీవోస్ ప్రతినిధులు, కాటారం మండల సర్పంచులు, కాటారం గ్రామ ప్రజలు సుమారు 100 మంది మరియు కాటారం పోలీస్ సిబ్బంది హాజరైనారు. భూపాలపల్లి అడిషనల అందరితో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రిడ్జ్ నిర్వహించారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**శ్రీరాంపూర్( జనంసాక్షి):** ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా మార్చుకోవాలని శ్రీరాంపూర్ కొత్త రోడ్లో నిర్చహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ పిలుపు నిచ్చారు.వార్డు ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమే ప్రమాదనలకు కారణం అవుతుందని అన్నారు.ప్రమాదాలకు నివారించవచ్చు అని,మద్యం సేవించి వాహనం నడపటం కారణంగా వాహదారునితో పాటు ఇతరులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని,ప్రతి వాహన దారుడు హెల్మెట్,అబశ్రీశ్రీసీట్ బెల్ట్ ధరించాలని ,మైనర్లకు వాహనాలను అందజేయవద్దని,ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ఇండ్లకు చేరుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సిఐ శ్రీలత,ఎస్ఐ సంతోష్,లక్ష్మీ ప్రసన్న,పోలీస్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామికి రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు పూజలు

**భీమదేవరపల్లి, జనవరి 10 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు మంగళవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మడికాయ ముక్కును కోడెను స్వామివారికి సమర్పించి, వీరభద్ర స్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా భక్తుల కోసం కల్పించిన వసతులు, ఏర్పాట్లను పరిశీలించిన ఆయన అన్ని సక్రమంగా ఉన్నాయని కొనియాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినందుకు ఆలయ ఈవో పి. కిషన్‌రావును ప్రత్యేకంగా అభినందిస్తూ చాలా చక్కగా నిర్వహిస్తున్నారు. అంటూ వెన్నుతట్టి ప్రోత్సహించారు.



అనంతరం అర్చకులు, ఆలయ సిబ్బందిని ఒకచోట సమావేశపరిచి మాట్లాడుతూ, భక్తులకు సేవే పరమావధిగా కలిసిమెలిసి సమిష్టిగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా, నిరాటంకంగా నిర్వహిస్తూ దేవాలయానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జాతర సందర్భంగా భక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండి పరస్పర సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఉప ప్రధానార్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు సహా ఇతర అర్చకులు స్పందిస్తూ ఈవో ఆదేశాల మేరకు అందరం కలిసి మెలిసి విధులను సక్రమంగా నిర్వర్తిస్తామని రీజినల్ జాయింట్ కమిషనర్‌కు ముక్తకంఠంతో హామీ ఇచ్చారు. అనంతరం అర్చకులు రామకృష్ణారావుకు ఘనంగా వేద ఆశీర్వచనంతో ఆశీర్వాదాలు అందజేశారు. అర్చకులు,సిబ్బంది సహకారానికి కృతజ్ఞతలు తెలిపిన రీజినల్ జాయింట్ కమిషనర్,జాతరను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను సాగనంపారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ చర్యలు

జరుగుతుందని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, అందుకు గ్రామస్తులు, అధికారులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీలు హెలిపాడ్ ప్రాంతాన్ని, పంప్ హౌస్, ప్రధాన కాలువ, ప్రధాన కాలువ డెలివరీ సిస్టమ్ డీసీ వద్ద జరగబోయే పూజా కార్యక్రమ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆదిలాబాద్ ఆర్డీఓ స్రవంతి, నీటి పారుదల శాఖ ఎస్ఈ విశ్వ కళ్యాణ్, ఇంజనీర్లు, తహసీల్దార్లు రాజేశ్వరి, శ్రీనివాస్, అగ్ని మాపక, వైద్య, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, జనవరి 13 (జనం సాక్షి) :** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ల ఆధ్వర్యంలో రైతు రుణ విమోచన కమిషనర్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తెలంగాణ రైతు రక్షణ సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, సలహాదారులు సుధాకర్, ఉపాధ్యక్షులు చవుల్ల రామారావు, హింగే రవీందర్, కార్యదర్శి సురావు బాబురావు, జిల్లా నాయకులు అంబిరి శ్రీనివాస్, నడికూడ ఎల్కతుర్తి, పరకాల మండల అధ్యక్షులు వాంకే రాజు, కొక్కు తిరుపతి, లక్కర్సు మధుకర్, కమలాపూర్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధాకర్, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి కొదటీ మాధవరావు, రైతు నాయకులు లోనే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగరలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు

**ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్..**



పెద్దవంగర జనవరి 13(జనం సాక్షి)రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సమావేశం నిర్వహించిన మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికాలో ఎస్ ఐ ప్రమోద్ కుమార్ గౌడ్, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. బైక్ మీద వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని రోడ్డుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుమాధవ్, సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్, తహసీల్దార్ ఆర్ ఐ లస్కర్,రమేష్, ఎండీ జానీ, ముత్యాల పూర్ణచందర్, దండే రమేష్, లింగమూర్తి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# నాంచారి మడూర్‌ను మండలంగా ప్రకటించాలి



**తొర్రూరు , జనవరి 13(జనం సాక్షి) :** నాంచారి మడూరును ప్రత్యేక మండలం చెయ్యాలని తోరూర్ ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరిన గ్రామస్తులు మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామం దినదినము అభివృద్ధి చెందినటువంటి నాంచారి మడూర్ గ్రామం మండలముగా కావడానికి అన్ని విధాలుగా అర్హతలు కలిగి ఉన్న గ్రామం. మా గ్రామంలో ఉన్న టిజిబివి బ్యాంకుకు అనుసంధానంగా చుట్టుప్రక్కల గల 10 గ్రామాల ప్రజలు ఈ యొక్క గ్రామంలో ఖాతాదారులుగా బ్యాంకు లావాదేవీలతోపాటు వారి వ్యవసాయ భూములకు సంబంధించిన క్రాప్ లోన్లు, భూమి లోన్లు మరియు భూమి (మార్ట్ కేజీ) వంటివి కూడా తీసుకుంటారు కనుక బ్యాంకు కు నిత్యం ఆయా గ్రామాల ప్రజలు వచ్చి వచ్చి వెళుతుంటారు. అలాగే నేషనల్ హైవే కూడా కలిగి ఉండడంతో వరంగల్ నుండి మరియు విజయవాడ, ఖమ్మం నుండి వచ్చే ప్రజలు, మరియు వర్తక వ్యాపారులు మా గ్రామం వద్ద ఆర్టీసీ బస్సులకు రిక్వెస్ట్ స్టాపు ఉండడంతో మెయిన్ చౌరస్తా మాదిరిగా మధ్యలో అంబేద్కర్ విగ్రహం ఉండడంతో వాహనదారులకు ప్రయాణం సులువదాయకమవుతుంది ఇక్కడి నుండి పాలకుర్తి,కొడకండ్ల, దేవరుప్పుల, స్టేషన్ ఘణపూరం మండలాలతోపాటు ఇక్కడ నుండి రోడ్డు మార్గం కిలోమీటర్లు లో తక్కువ వస్తుండడంతో హైదరాబాదుకు వెళుతుంటారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు నిత్య అవసరాల సరుకుల, ఎరువులు కోసం నిత్యం వస్తుంటారు, వెళ్తుంటారు కనుక ప్రజలతో రద్దీగా రోజంతా ఉంటుంది. ఈ గ్రామంలో జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాల, జ్యోతిరావు పూలే డిగ్రీ కళాశాల, వ్యవసాయ రైతుల కోసం నాలుగు ఎరువుల దుకాణాలు కూడ కలవు ఇండ్ల నిర్మాణం కోసం సిమెంట్ ఐరన్ షాపులు ఉన్నాయి వ్యాపారానికి కూడా ప్రజలకు కేంద్రంగా ఉంది. మరియు అన్ని సదుపాయాలకు అనుకూలంగా ఉండడంతో నాంచారి మడూరు గ్రామం మండలం కావడానికి అన్ని విధాల గ్రామాల ప్రజలందరూ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కుల పెద్దలు అందరు పాల్గొన్నారు

## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ



**ములుగు/వెంకటాపూర్, జనవరి13(జనం సాక్షి):** నల్లగుంట గ్రామంలోనీ క్రికెట్ క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ మరియు గ్రామ ఉపసర్పంచ్ మోరె లింగస్వామి క్రీడాకారుల టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ మాట్లాడుతూ నల్లగుంట గ్రామం క్రీడాకారుల పేరుపొందిన గ్రామము అని ఎందరో మహానుభావులు గ్రామాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని నల్లకుంట గ్రామం క్రీడాకారులకు పుట్టిన గ్రామం అని ఎందరో పోలీస్ ఆఫీసర్లను ఉద్యోగులను చేసిన గ్రామం అని క్రీడా దారుణ గ్రామానికి పేరు ప్రతిష్టరు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో 4వ వార్డ్ మెంబర్ పొనగంటి రవి,ఎన్.కిరణ్,వరుణ్, రాజ్ కుమార్,రాజు,కార్తీక్ ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిపేట జాతర జాగ మాదే..

- 40 ఏళ్లుగా వాడుకుంటున్నారు
- ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు
- ప్రభుత్వం ఆదుకోవాలని అంటున్న బైరి ఈశ్వరయ్య



**వరంగల్ ఈస్ట్, జనవరి 13 (జనం సాక్షి) :** వరంగల్ నగర సమీపంలోని అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర జాగ తమదేనని తాము 40 సంవత్సరాలుగా జాతర కోసం జాగా ఇస్తే తమకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుండి కానీ జాతర కమిటీ నుండి కానీ సహాయం అందలేదని జాతర జాగ ఓనర్ బైరీ ఈశ్వరయ్య తన ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం జాతర ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు జాతరకు సంబంధించి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా అక్కడ తన ఆవేదనను ఈశ్వరయ్య ఎమ్మెల్యేకు వివరించాడు. తనది ఎకరం భూమి జాతర కోసం వాడుకుంటున్నారని అన్నాడు. తనకు ప్రభుత్వం నుండి కానీ జాతర కమిటీ నిర్వాహకుల నుండి గాని ఎలాంటి ఆర్థిక సాయం అందటం లేదని చెప్పాడు. అంతేకాకుండా జాతర ప్రాంతంలో తన జాగకు సుమారు రెండు కోట్ల విలువ ఉంటుందని తనకు ప్రభుత్వం ఆ డబ్బు ఇప్పించేలా చేయాలని ఈశ్వరయ్య కోరాడు. లేదా ఎండోమెంట్ ద్వారా ఎక్కడైనా దీనికి సరిపోయేటువంటి జాగలు ఇచ్చి తనను తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఈశ్వరయ్య వేడుకుంటున్నాడు. ఈ విషయమై ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ తాను రెవెన్యూ ఎండోమెంట్ అధికారులతో పాటు కలెక్టర్ తో మాట్లాడి ఎండోమెంట్కు సంబంధించిన భూమిని రిప్లేస్ చేసి ఈశ్వరయ్యకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పశువుల అక్రమ రవాణా.. ముగ్గురు అరెస్ట్

**చింతలమానేపల్లి (జనం సాక్షి):** కోర్శిని గ్రామంలోని అటవీ ప్రాంతం గుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అటవీ శాఖ అధికారులు మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎఫ్.ఆర్.వో సుభాష్ కథనం ప్రకారం కోర్శిని బీట్ పరిధిలోని కాంప్లెక్ట్ నంబర్ 174 అటవీ ప్రాంతంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హైమావతి, ఎఫ్.బి.ఓ ప్రభాకర్ బృందం రాత్రి గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా అటవీ లో వాహనం కనిపించింది. అధికారులు వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో 18 పశువులను తరలిస్తున్నట్లు గుర్తించారు. నిందితులు గంగాపూర్‌కు చెందిన జెల్లంపల్లి నారాయణ, బైంసాకు చెందిన మహమ్మద్ మోయిన్ ఉల్లాఖాన్, మహమ్మద్ మోబిన్ ఖురేషిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అటవీ చట్టాల ప్రకారం వారి పై కేసు నమోదు చేసి, పశువులను మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## టిఎస్‌టిడబ్ల్యూటియు క్యాలెండర్ ఆవిష్కరణ



**హనుమకొండ ప్రతినిధి జనవరి 13 (జనం సాక్షి)** :తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం టిఎస్ టి డబ్ల్యూ టి యు క్యాలెండర్ మంగళ వారం హనుమకొండ జనగామ జిల్లా అధికారిని డిటిడిఓ ఆర్.ప్రేమకళ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిటిడిఓ ఇన్చార్జి నాగసాగర్ , హనుమకొండ ఏటీడీఓ హసీనా ,డిటిడిఓ ఆఫీస్ హనుమకొండ యందు ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, హనుమకొండ జనగామ జిల్లా అధ్యక్షుడు అజ్మీర కిస్టు హనుమకొండ జనగాం వరంగల్ పిఎంఆర్సి ఏ సి ఎం ఓ సారయ్య , హనుమకొండ జనగామ జిల్లా టీఎస్ టీ డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షులు బానోత్ పరుశురాం, ప్రధాన కార్యదర్శి బానోత్ సమ్మయ్య, ఉపాధ్యాయులు కె రవికుమార్,పూర్ణచందర్ పాల్గొన్నారు.

# పక్షుల ఆవశ్యకతపై ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

- **వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ**

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** పర్యావరణంలో ఉన్న పక్షుల గురించి ప్రతీ పాఠశాల విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ అన్నారు. జిల్లాలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరిత వనంలో మంగళవారం మహారాష్ట్రలోని పాండరకవడ గ్రామం నుంచి విద్యార్థులు పక్షుల గురించి తెలుసుకోవడానికి వచ్చారు. ఈ క్రమంలో వారు పక్షుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కృష్ణను కోరగా వారి విజ్ఞప్తి మేరకు కృష్ణ పిల్లలకు పలు విషయాలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పక్షులంటే ఎవరికీ తెలియకుండా పోతుందన్నారు. అందరూ సెల్ ఫోన్ మాయలో పడి ప్రకృతిని నిర్లక్ష్యం చేనస్తున్నారన్నారు. ఫలితంగా ప్రకృతిలో ఉన్న పక్షులు మన కంటికి కనిపించకుండా అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హరిత వనంలో ఎన్నో రకాల వివిధ రకాల పక్షి జాతులు ఉన్నాయన్నారు. ఈ పక్షుల గురించి జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు. శీతాకాలం కావడంతో ప్రస్తుతం వివిధ దేశాలనుంచి ఎన్నో రకాల పక్షి జాతులు జిల్లాకు వలస రావడం జిల్లాకే గర్వకారణం అని సూచించారు.



## రోడ్ భద్రత కార్యక్రమం

**లింగాల ఘణపురం, జనవరి 13 (జనంసాక్షి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని, వరంగల్ జూ సన్ ప్రీత్ సింగ్ ఐజూ రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు లింగాల ఘనపూర్ ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ రోడ్ భద్రతా కార్యక్రమం చేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాల వల్ల చనిపోయే వారి సంఖ్య క్యాన్సర్ వ్యాధి వల్ల చనిపోయేవారి కంటే ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత ప్రభుత్వం రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. జరుగుతున్న ప్రమాదాలలో 50% కంటే ఎక్కువ ప్రమాదాలు 35 ఏళ్ల లోపు ఉన్న యువత వల్లే జరుగుతున్నాయి తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ముఖ్యంగా పాఠశాల విద్యార్థులపై దృష్టి పెట్టడం జరిగిందని, తద్వారా చిన్నతనం నుండే వారికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రోండ్ల శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, గుర్రం బాలరాజు గౌడ్, వార్డ్ మెంబర్స్ శ్రీవాణి, అజయ్, వేణుగౌడ్, నాయకులు కుర్రెముల రమేష్ గౌడ్, మారబోయిన వేణు,సతీష్, కుర్రెమూల లక్ష్మీనారాయణ మొటికె సంపత్ మాజీ ఉప సర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి, పాల్గొన్నారు.

# వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- **రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**
- **సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటాపురం**



**నూగూర్ వెంకటాపురం జనవరి 13(జనం సాక్షి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్,ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న అలైవ్ అరైవ్ 2026రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణం నష్టాన్ని నివారించడం ప్రతి పౌరుల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, కోల్పోతున్నారని అన్నారు. ప్రతిభను సురక్షితంగా, ప్రతి వ్యక్తి కావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు ఇతర వాహనాల వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పాటించాలన్నారు. కోడల వద్ద సిగ్నల్స్ తప్పనిసరిగా అనుసరించి నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. పాదచర్ల భద్రతను గౌరవిస్తూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు స్వచ్ఛందంగా పాటించి, తమ ప్రాణాలతో పాటు ఇతర ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులు వెంటనే 112 నెంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతి రావు,వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షేక్ సన్నీ, నూగూర్ సర్పంచ్ ఇండ్ల శ్రీను,ఆటో డ్రైవర్స్, ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణంలో బెల్ట్ షాపులపై ఆకస్మిక తనిఖీలు

- **భారీగా మద్యం స్వాధీనం**
- **నిర్వాహకులపై కేసులు నమోదు**
- **రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ హెచ్చరిక**



**రామకృష్ణాపూర్, జనవరి 13(జనంసాక్షి):** పట్టణంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై రామకృష్ణాపూర్ పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడినట్లు రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ తెలిపారు. పట్టణంలోని గాంధీనగర్, రామ్‌నగర్, కనకదుర్గ కాలనీ, ఆర్కే--4 గడ్డ, శాంతినగర్, అబ్రహం నగర్, లెనిన్ నగర్, జోడుపంపుల ఏరియా, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, చైతన్య కాలనీ, తిలక్ నగర్ తదితర కాలనీల్లో ఏకకాలంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ తన సిబ్బందితో కలిసి పలు కాలనీల్లోని బెల్ట్ షాపులు (మద్యం గొలుసు దుకాణాలు) తనిఖీ చేయగా, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం భారీగా స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ పట్టణంలో బెల్ట్ షాపులు నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అక్రమంగా మద్యం విక్రయించినా, బెల్ట్ షాపులు కొనసాగించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే బైండోవర్ కూడా చేస్తామని స్పష్టం చేశారు. ఇకనైనా బెల్ట్ షాపులు మూసివేయాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరకు భారీ బందోబస్తు

**పోలీసు సిబ్బందికి డీసీపీ కవిత దిశానిర్దేశం**

**భీమదేవరపల్లి, జనవరి 13(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర సందర్భంగా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జాతరకు విధులు నిర్వహించేందుకు విచ్చేసిన పోలీసు సిబ్బందికి డీసీపీ (సెంట్రల్ జోన్) కవిత ఆధ్వర్యంలో పలు సూచనలు, మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ కవిత మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలు కాపాడాలని ట్రాఫిక్ మహిళలు–పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కాజీపేట ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పాల్గొన్నారు. జాతర బందోబస్తులో ఇద్దరు ఏసీపీ స్థాయి అధికారులు, పది మంది ఇన్స్పెక్టర్లు, 25 మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, 350 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జాతరను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు పోలీసు అధికారులు స్పష్టం చేశారు.

## అరైవ్. అలైవ్.. రోడ్డు భద్రతపై అవగాహన



**టేకుమట్ల జనవరి 13 (జనంసాక్షి) :** టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని రామకృష్ణపూర్ (వి) గ్రామ సర్పంచ్ నాంపల్లి వీరేశం అధ్యక్షతన మంగళవారం' ఆరైవ్. ఆలైవ్.'రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు యువకులు అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు ఆటోడ్రైవర్లు రోడ్డు ప్రమాదాల వల్ల బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల ఎస్సై దాసరి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఆరైవ్ అలైవ్ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు దెబ్బతింటున్నాయని ఈ గ్రామంలో గతంలో రోడ్డు ప్రమాదం వల్ల తమ వ్యక్తులను కోల్పోయిన కుటుంబాలు ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులను గూర్చి వివరించారు ప్రతిరోజు జరుగుతున్నటువంటి ప్రమాదాలను గుర్తుపెట్టుకుని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు మద్యం సేవించి వాహనం నడపడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు కారణమని చెప్పారు ట్రాఫిక్ నియమాలను పాటించని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత మండలం గా నిర్మించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు యువత రోడ్డు భద్రత అవగాహనపై నియమాలు పాటించాలని స్పష్టం చేశారు గతంలో రోడ్డు ప్రమాదంలో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు పాల్గొని తమ ఆవేదనను పంచుకున్నారు తల్లి తండ్రి ఎదిగి వచ్చిన కొడుకులు కూతుళ్లు సంపాదించే వ్యక్తిని యాక్సిడెంట్లో కోల్పోయి వారు అనుభవిస్తున్న బాధలను వెల్లడించారు తమకి జరిగిన అన్యాయం మరెవరికి జరగకుండా ఉండకూడదని రోడ్డుపై వెళ్లేటప్పుడు మీకోసం మీ ఇంట్లో ఎదురుచూసే మీ భార్య పిల్లలను గుర్తు చేసుకోవాలని వారు కన్నీటి పర్యంతమయ్యారు వారి మాటలు సదస్సులోని అందర్నీ ఆలోచింపజేశాయి. అనంతరం కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.